# బలగం TV
BALAGAM
నిజమే మా బలం.. ప్రజలే మా బలగం
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ శనివారం 21 సెప్టెంబర్ 2024 | www.balagamtv.com | పేజీలు 4


## హైదరాబాద్‌లో భారీ వర్షం

బలగం టీవి, హైదరాబాద్



హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిస్తోంది. దీంతో రోడ్లు జలమయమయ్యాయి. దాంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉప్పల్, బోడుప్పల్, పీర్జాదిగూడల, నాగోల్, హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్బీనగర్, చైతన్యపురి, కొత్తపేట, సరూర్‌నగర్, అంబర్‌పేట్, రామంత పూర్, గోల్నాక, నారాయణగూడ, రామంతాపూర్, ముషీరాబాద్, రాజేంద్ర నగర్, మలక్‌పేట, చంపాపేట, కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట, బాలానగర్, జీడీమెట్ల, షాపూర్ నగర్, సూరారం, సుచిత్ర, కోఠి, అబిడ్స్, నాంపల్లి, బషీర్ బాగ్, నాంపల్లి, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీ నగర్, అడిక్ మెట్, జవహర్ నగర్, కవాడిగూడ, దోమల్ గూడ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది.

# హైడ్రాకు ఫుల్ పవర్స్..!

## ఈ ఏడాది నుంచే రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్

- హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం.
- 51 గ్రామ పంచాయతీలు హైడ్రా పరిధిలోకి వస్తాయని పేర్కొన్న కేబినెట్
- 3 యూనివర్సిటీల పేర్లు మార్పు
- జనవరి నుంచి రేషన్ ద్వారా సన్న బియ్యం
- ఆర్ఆర్ఆర్ ను ఖరారు చేసేందుకు 12 మందితో కమిటీని ఏర్పాటు.



బలగం టీవి, హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తోన్న హైడ్రాకు.. విస్తృత అధికారులు ఇచ్చింది. దాంతో.. అన్ని శాఖల మాదిరిగానే హైడ్రా పని చేయనుంది. అన్ని అధికారాలు ఇక హైడ్రాకు ఉంటాయని చెప్పారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు వడ్లపై 500 రూపాయల బోనస్ ఇచ్చే అంశంపై కూడా కేబినెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో చర్చించారు. దీనిపై కూడా సానుకూల నిర్ణయం తీసుకుంది రాష్ట్ర మంత్రి వర్గం. ఈ ఏడాది నుంచే రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పలు వేదికలపై ప్రకటించినట్టుగా.. మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. కోటీ మహిళా విశ్వవిద్యాలయం పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీగా, టెక్స్టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు తెలంగాణ

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం పూర్తి అయింది. కేబినెట్ భేటీ అనంతరం నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు మీడియాకు వివరించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, నాలాల్లో అక్రమ నిర్మాణాలును కూల్చివేసేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలించినట్లు తెలిపారు. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని పలు విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై రప్పిస్తున్నామని వెల్లడించారు. ఆ విభాగానికి 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కేటాయిస్తున్నామని తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులకు రూ.4637 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పరిశీలించి ఇంజినీర్లు, ఏజెన్సీతో మాట్లాడామని వివరించారు. 2027 సెప్టెంబర్‌లోగా ఎస్ఎల్‌బీసీ, డిండి పనులు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ నుంచి ఎంఎస్‌పీకి అదనంగా రూ.500 చెల్లించి సన్నాలు కొంటామని వెల్లడించారు.

ఇక కోఠి మహిళా, తెలుగు విశ్వవిద్యాలయం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ యూనివర్సిటీలకు పేర్ల మార్పునకు తెలంగాణ కేబినెట్ తాజాగా ఆమోదం తెలిపిందని వివరించారు.

**మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలివే..**

హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం.
51 గ్రామ పంచాయతీలు హైడ్రా పరిధిలోకి వస్తాయన్న కేబినెట్.
ఆర్ఆర్ఆర్ ను ఖరారు చేసేందుకు 12 మందితో కమిటీని ఏర్పాటు.
ఆర్ఆర్ఆర్ కమిటీ కన్వీనర్‌గా ఆర్ అండ్ బీ ప్రిన్సిపల్ సెక్రటరీ.
కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం.
తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం.
హ్యాండ్లూమ్ టెక్నాలజీ, ఇనిస్టిట్యూట్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం.
సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం.
మనోహరాబాద్ మండలంలో లాజిస్టిక్ హబ్ కు కేబినెట్ ఆమోదం.
ఎస్ఎల్బీసీ టన్నెల్ రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం.
టన్నెల్ పనులకు రూ.4637 కోట్లు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం.



## ఎఫ్‌టీఎల్‌ను ఏ నిబంధన కింద నిర్ధారిస్తారు

- హైకోర్టు

బలగం టీవి, హైదరాబాద్

చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని ఏ నిబంధన కింద నిర్ధారిస్తారో వివరణ ఇవ్వాలంటూ తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించడానికి చట్టబద్ధమైన నిబంధనలున్నాయా? లేదంటే ప్రభుత్వ ఉత్వర్వులు ఆధారంగా చేస్తారా? అంటూ హైకోర్టు ప్రశ్నించింది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి 160 ఎకరాలు ఉందని ఏ ప్రాతిపదికన నిర్ధారించారో చెప్పాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేట గ్రామ సర్వే నెం 47లో అమర్? కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఉన్న తన ప్లాట్‌లోని నిర్మాణాల్లో జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ ఊర్మిళాదేవి అనే మహిళ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాదే, జస్టిస్ జె. శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

పిటిషనర్ తరపు న్యాయవాది పి.రాయరెడ్డి వాదనలు వినిపిస్తూ నీటిపారుదల శాఖలోని చెరువుల మ్యాప్ ప్రకారం దుర్గం చెరువు విస్తీర్ణం 65 ఎకరాలు ఉందని, అయితే 160 ఎకరాలుగా అధికారులు నిర్ధారించారన్నారు. ఏ ప్రాతిపదికన చెరువు విస్తీర్ణం పెరిగిందో చెప్పలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చెరువుకు 50 మీటర్లు ఎఫ్టీఎల్?గా ఉంటుందని, అయితే అక్కడ ప్రైవేటు భూమి ఉన్నట్లయితే భూసేకరణ చట్టం కింద సేకరించాల్సి ఉందన్నారు. ఈ దశలో ధర్మాసనం జోక్యం చేసుకుంటూ ఎలాంటి చట్టం అమలులో లేని పక్షంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రామాణికమవుతుందని వ్యాఖ్యానించింది.

ఎఫ్‌టీఎల్‌లో లేదని తాము చెప్పిన వెంటనే 2వేలకు పైగా పిటిషన్లు దాఖలవుతాయనడంలో ఎలాంటి సందేహం లేదంది. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు అనుసరించే పద్ధతులు, నిబంధనలు ఏమైనా ఉంటే చెప్పాలని ఆదేశించింది. ఒకవేళ లేని పక్షంలో మార్గదర్శకాలు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తామని వ్యాఖ్యానించింది. పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను 23కు వాయిదా వేసింది.

## సింగరేణి కార్మికులకు బోనస్..

- దసరాకు ముందే కార్మికుల కుటుంబాల్లో పండగ
- కార్మిక కుటుంబాలకు అందనున్న రూ.796 కోట్లు
- ఒక్కో కార్మికునికి రూ.1.90 లక్షలు
- తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ.5 వేలు అందజేత
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



బలగం టీవి, హైదరాబాద్

సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. సింగరేణి కార్మిక కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా దసరాకు ముందే బోనస్ ప్రకటించారు. గతేడాది సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాల ఆధారంగా బోనస్‌ను ప్రకటించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఒక్కో కార్మికునికి రూ.1.90 లక్షలు, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు చొప్పున బోనస్ ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు అగ్రభాగాన నిలిచారని, ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంతో గని కార్మికుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి కొనియాడారు. అనంతరం సింగరేణి లాభాలు, విస్తరణ.. బోనస్‌కు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విలేకరులకు వివరించారు.

రాష్ట్రానికే తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థ రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలతో పాటు ఇతర సంస్థలకు బొగ్గు సరఫరా చేయడంతో పాటు ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేస్తోంది. సింగరేణి కార్మికుల శ్రమతో 2023–24 సంవత్సరంలో సంస్థకు మొత్తంగా రూ.4,701 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించగా మిగిలినవి రూ.2,412 కోట్లు. ఇందులో మూడో వంతు రూ.796 కోట్లను కార్మికులకు బోనస్‌గా ప్రకటిస్తున్నాం. సింగరేణిలో మొత్తం 41,387 మంది శాశ్వత కార్మికులు, ఉద్యోగులు ఉన్నారు. ఒకొక్కరికి బోనస్ కింద రూ.1.90 లక్షలు అందించనున్నాం. గతేడాది సింగరేణి కార్మిలకు అందిన బోనస్ రూ.1.70 లక్షలు మాత్రమే. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఒకొక్కరికి అదనంగా అందుతున్న మొత్తం రూ.20 వేలు.లి

**కాంట్రాక్ట్ కార్మికులకూ....**

సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. సంస్థలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారు. వారందరికీ తొలిసారిగా రూ.5 వేల బోనస్‌ను మిగితా 3వ పేజీలో

## తెలంగాణ రైతులను మోసం చేసిన కాంగ్రెస్

- ప్రధాని మోడీ



బలగం టీవి, హైదరాబాద్

తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోడీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్ధానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు. అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని అన్నారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని ఆరోపించారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే .. అత్యంత అవినీతిపరులని మోదీ విమర్శించారు.గణపతి పూజను కూడా కాంగ్రెస్ పార్టీ ద్వేషిస్తుందన్నారు. గణపతి పూజకు వెళ్తే కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో గణపతి బప్పను చెరశాలలో వేశారని, ఓ విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో పెట్టారని ఆయన పేర్కొన్నారు. గణపతి బప్పకు జరిగిన అవమానంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడడం లేదని, వాళ్లు తమ నోటిని కట్టేసుకున్నరాన్నారు.

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, మోసాలు.. అబద్దాలు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయని, మహా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయాలు, అవినీతి కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల్ని వాడుకున్నట్లు ఆరోపించారు. రైతుల్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో ఛాన్సు ఇవ్వకూడదని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నదని, ఈ కులాలను తొక్కిపెట్టిన కాంగ్రెస్‌ను పారద్రోలాలన్నారు.

లబ్ధిదారులు కేవలం మిగితా 3వ పేజీలో

## ప్రతి టెండర్ వివరాలను బహిర్గతం చేయాలి

- అమృత్ టెండర్ల అవినీతిపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ



బలగం టీవి, హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతున్న విషయంలో జోక్యం చేసుకుని నిజాలను నిగ్గు తేల్చాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, టోచన్ సాహూ లకు కెటిఅర్ లేఖ రాశారు. ఇప్పటికే అమృత్ టెండర్ల పైన మా పార్టీతో సహా రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ అనేకసార్లు ఈ అవకతవకలపైన స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క మాట కూడా సమాధానంగా రాలేదని కేటీఆర్ తన లేఖలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో దాదాపు 1500 కోట్ల రూపాయల టెండర్లు ముఖ్యమంత్రి సొంత బావమరిది కంపెనీకి అర్హతలు లేకున్నా కట్టబెట్టారన్న ఆరోపణలపైన కేంద్ర ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని కేటీఆర్ కోరారు. ఈ టెండర్ల తాలూకు సమాచారాన్ని బయటకు పొక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకొన్నదన్న విషయాన్ని కేంద్రమంత్రికి దృష్టికి కేటీఆర్ తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఈ అంశంలో సమాచారం ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రి బావమరిది ఈ మొత్తం వ్యవహారంలో భాగస్వామిగా ఉన్నారని, ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వ నిధులకు సంబంధించిన విషయం అయినందున వెంటనే అమృత్ పథకంలో గత తొమ్మిది నెలలుగా జరిగిన ప్రతి టెండర్ ని సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ టెండర్లను రద్దు చేయాలని కేటీఆర్ కేంద్ర మంత్రిని కోరారు.

ఎలాంటి అనుభవం లేకున్నా కేవలం ముఖ్యమంత్రి బంధువు అన్న ఏకైక అర్హతతో ఈ టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం అయా కంపెనీలకు కట్టబెట్టిందని కేటీఆర్ ఆరోపణ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అటు టెండర్ల విషయాన్ని కానీ, టెండర్లు దక్కించుకున్న కంపెనీల తాలూకు విషయాన్ని కానీ బయటకి పొక్కకుండా మున్సిపల్ శాఖ

డిపార్ట్మెంట్ లతో పాటు ఇతర ఈ టెండరింగ్ వెబ్ సైట్లలోనూ మిగితా 3వ పేజీలో

## లడ్డూ కల్తీ పై నివేదికివ్వండి



బలగం టీవి, హైదరాబాద్

తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిన కల్తీ నెయ్యి వాడినట్టు వచ్చిన ఆరోపణలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏపీ సర్కారును కేంద్ర మంత్రి నడ్డా కోరారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబుతో తాను మాట్లాడానని, వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపాలని కోరానన్నారు. ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరోవైపు, ఈ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు అవసరమని, దోషులకు తగిన శిక్ష పడాల్సిందేనని కేంద్ర ఆహార శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. కల్తీ నెయ్యి ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ డిమాండ్ చేశారు. ఇది కేవలం కుంభకోణమే కాదని, హిందూయిజం నాశనానికి జరిపిన కుట్రగా ఆయన అభివర్ణించారు.

తిరుమల నెయ్యి కల్తీపై అయోధ్య ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఒక వేళ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలవడం నిజమైతే అది క్షమించరాని నేరం. దానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని ఆయన డిమాండ్ చేశారు. 'వైష్ణవులు, కొందరు భక్తులు కనీసం వెల్లుల్లి, ఉల్లిపాయ కూడా ముట్టరు. అలాంటి పరిస్థితుల్లో నెయ్యిలో కొవ్వు కలిపారనడం నిజంగా దురదృష్టకరం. ఇది హిందువుల విశ్వాసాలను ఎగతాళి చేయడమే' అని అన్నారు.

తిరుమల కల్తీ నెయ్యి వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. తిరుమల లడ్డూ కల్తీతో హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ విషయంలో కోర్టు జోక్యం చేసుకుని హిందువుల మతపరమైన హక్కులను కాపాడాలని సత్యం సింగ్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు.

## ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి ఊరట

బలగం టీవి, హైదరాబాద్

ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట లభించింది. కేసును భోపాల్ కోర్టుకు బదిలీ చేయాలన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఊహాజనితమైన అంశాలతో స్పష్టమైన ఆధారాలు లేకుండా పిటిషన్ వేశారని, విచారణ జరుగుతున్న దశలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం చెప్పింది. కేసు విచారణలో ఏసీబీ డీజీ సీఎం, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డికి రిపోర్టు చేయనక్కర్లేదని సుప్రీంకోర్టు తెలిపింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేయాలని, కేసు విచారణలో సీఎం రేవంత్ జోక్యం చేసుకోకూడదని ఆదేశించింది. కేసు విచారణపై విశ్రాంత జడ్జి పర్యవేక్షణకూ నిరాకరించిన సుప్రీంకోర్టు, భవిష్యత్‌లో సీఎం జోక్యంపై ఆధారాలుంటే కోర్టుకు వెళ్లొచ్చని తుది ఉత్తర్వులు జారీ చేసింది.

మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ధర్మాసనాన్ని ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు పలు సూచనలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉందని పేర్కొన్న ధర్మాసనం, ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని వెల్లడించింది. సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలను సుప్రీంకోర్టు అంగీకరించింది.

## నాగర్ కర్నూల్ జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం



బలగం టీవి, హైదరాబాద్

పెండింగ్ ప్రాజెక్టుల పురోగతి త్వరితగతిన పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులతో శుక్రవారం ఎస్ ఎల్ బి సి టన్నెల్ మన్నెవారిపల్లి వద్ద సమీక్షా సమావేశంలో మిగితా 3వ పేజీలో

# సమతుల ఆహారం తీసుకోవాలి..



- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**బలగం టీవీ, సిరిసిల్ల**

బాలికలు, గర్భిణులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోషణ్ మాస్ పై జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఎనిమియా నిర్ధారణ పరీక్షలపై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంతమందికి పరీక్ష చేశారో అనే వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం బాలికలు గర్భిణులు బాలింతలు కలిపి 34 వేల మంది ఉండగా, ఇప్పటివరకు 17, 820 మందికి పరీక్షలు చేశారని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రక్త శాతం తక్కువ ఉన్న వారికి ఐరన్, క్యాల్షియం టాబ్లెట్లు ఇప్పించాలని, ఆకుకూరలు, బెల్లం ఖర్జూర తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.

**కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలి...**

ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో లబ్ధిదారులందరిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వారిని నిరంతరం పర్యవేక్షించాలని , స్థలం ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో కిచెన్ గార్డెన్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. కూరగాయలు, ఆకుకూరల మొక్కలు పెట్టేలా చూడాలని, రక్తహీనత పోషకాహర లోపంతో ఎవరు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిడిపివోలు, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులతో నిత్యం సాధన చేయించాలి..



- కలెక్టర్ సందీప్ కుమార్

**బలగం టీవీ ,ఎల్లారెడ్డిపేట:**

పాఠశాలల్లో ఆయా సబ్జెక్టులలోని పాఠ్యాంశాలపై విద్యార్థులతో నిత్యం సాధన చేయించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్కపల్లిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాలయాల ఆవరణ, టీచర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. కట్టెల పొయ్యి పై ఆహార పదార్థాలను తయారు చేయవద్దని, వెంటనే సిలిండర్, గ్యాస్ స్టవ్ సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు మ్యాథ్స్, ఇతర పాఠ్యాంశాల పై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విద్యార్థులందరూ అన్ని సబ్జెక్టుల్లో రాణించేలా తీర్చిదిద్దాలని, చదవడం, రాయడం, ప్రశించే సామర్థ్యం వచ్చేలా సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పోటీ పరీక్షలలో విజయం సాధించేలా బోధించాలని అన్నారు . ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, తహసిల్దార్ రాంచంద్రం, ఎంపీడీఓ సత్తయ్య, ఆయా స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పలువురు ఎస్సైలు బదిలీ

**బలగం టీవీ , సిరిసిల్ల :**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో పలువురు ఎస్సైలు బదిలీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఎస్పీ అఖిల్ మహాజన్ ఉత్తర్వులు జారీ చేశారు.తంగళ్ళపల్లి ఎస్సై డి. సుధాకర్ ను సీసీఎస్ కు, గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్ ను తంగళ్ళపల్లి పీఎస్ కు, వెయిటింగ్ లో ఉన్న శివకుమార్ ను గంభీరావుపేట పీఎస్ కు బదిలీ చేశారు.

## అధ్యాపకుల అసభ్య ప్రవర్తన....

**బలగం టీవీ, గంభీరావుపేట**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకులు విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గత కొంతకాలంగా జూనియర్ కాలేజీలోని భౌతిక శాస్త్ర,ఇంగ్లీష్ అధ్యాపకు లు విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, మొబైల్ ఫోన్లలో అసభ్యకరమైన మెసేజ్ లు పంపించడం చేస్తుండడంతో, విసుగు చెందిన విద్యార్థినిలు తల్లిదండ్రులకు తెలపడంతో తల్లిదండ్రులు కాలేజీకి వచ్చి అధ్యాపకులను నిలదీశారు. పవిత్రమైన అధ్యాపక వృత్తిలో ఉండి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడటం ఏమిటి అని ప్రశ్నించారు. ఇకముందు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగవని అధ్యాపకులు తల్లిదండ్రులకు క్షమాపణలు తెలిపారు. విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన మాటవాస్తవమే అని, ఇలాంటివి మళ్లీ ఎప్పుడు చెయ్యమని, ఇకముందు ఎటువంటి తప్పు జరిగిన తాము పూర్తి బాధ్యత వహిస్తామని తల్లిదండ్రుల కు రాత పూర్వకంగా రాసి ఇచ్చారుఅధ్యాపకులు .

## త్వరలోనే స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నకలు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బలగం టీవీ , హైదరాబాద్**



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంపై మరోసారి గులాబీ జెండా ఎగరటం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. పార్టీ మారిన ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనర్హతవేటు ఖాయమని, త్వరలోనే స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నకలు రానున్నాయని వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఉప ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. పార్టీని మోసం చేసి, ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కి రాజకీయ స్వార్ధంతో పార్టీ మారిన కడియం శ్రీహరిని స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఓడించేందుకు ప్రజలు, అన్ని స్థాయిల గులాబీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు రాజయ్య వివరించారు.

అనేక అవకాశాలు ఇచ్చినా, మూడు సార్లు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించినా కేవలం రాజకీయ స్వార్థంతో పార్టీని వీడిన కడియం శ్రీహరికి గులాబీ శ్రేణులు ప్రజాక్షేత్రంలో బుద్ధిచెప్తారని కేటీఆర్ స్పష్టంచేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ పార్టీ ఎన్నికల అభ్యర్థిగా ఇప్పటికే అధినేత కేసీఆర్ తాటికొండ రాజయ్య పేరును ప్రకటించిన నేపథ్యంలో నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు.

పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేయడం కోసం త్వరలోనే నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టనున్నట్టు కేటీఆర్ తెలిపారు. త్వరలోనే స్టేషన్‌ఘన్‌పూర్‌లో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక నాయకులతో చర్చించి సమావేశ తేదీలను నిర్ణయించాలని రాజయ్యకు సూచించారు.

## పాము కాటుకు గురైన విద్యార్థికి మెరుగైన చికిత్స అందించాలి..



**బలగం టీవి, ఎల్లారెడ్డిపేట**

పాముకాటు గురైన విద్యార్థికి మెరుగైన చికిత్స అందించాలని,నిర్లక్ష్యం వహించిన బాధ్యులపైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఇల్లంతకుంట మండలం గాలి పెల్లి బీసీ సంక్షేమ హాస్టల్లో పాముకాటు గురైన విద్యార్థి ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఏబీవీపీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఉదయం సంఘటన జరిగితే సాయంత్రం వరకు అధికారలు స్పందించకపోవడం పట్ల వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది అని అన్నారు.జిల్లాలో ఇన్ని సంఘటలు జరుగుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎందుకు స్పందించడం లేదు అని అన్నారు.రోహిత్ కు మెరుగైన వైద్యం అందించాల అని అన్నారు.గురుకులలు హాస్టల్స్ లు సమస్యలలా నిలయలుగా మారాయని,అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ఉంటున్న దుస్థితి ఈ రాష్ట్రంలో ఉన్నదని అన్నారు.రాష్ట్రములో హాస్టల్లోని అనేక మంది విద్యార్థులు మరణిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. జిల్లాలో అనేక సంఘటనలు జరుగుతున్న ఎందుకు స్పందించడం లేదు అని గురుకుల హాస్టల్స్ సమస్యలపైన హై కోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ చేపట్టాలని అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి,ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు పెండ్యాల శివ ఏళ్లగాందుల శ్రీనివాస్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో తెల్లరేషన్ కార్డుల సంఖ్య తగ్గాలి : ఈటల రాజేందర్

**బలగం టీవి, హైదరాబాద్**

దేశంలో తెల్లరేషన్ కార్డుల సంఖ్య ఆరోగ్య శ్రీ కార్డుల సంఖ్య తగ్గాలని ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితాలు వద్దు మేం బతకగలం అనే స్థాయి ప్రజల్లో రావాలని, ఆ దిశగా ఎదగాలని ఆకాంక్షించారు. శుక్రవారం నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ పీఎం విశ్వకర్మ మొదటి వార్షికోత్సవ సమావేశంలో విద్యానగర్‌లో ఎంపీ పాల్గొన్నారు. పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లను ఈటల అందించారు. ఈ సందర్భంగా సభలో ఎంపీ ఈటల మాట్లాడుతూ 77 ఏళ్ల తర్వాత కూడా ఈ దేశంలో పేదరికం, ఆకలి ఉందనే ప్రధాని నరేంద్ర మోడీ పీఎం విశ్వకర్మ లాంటి పథకాలను తీసుకువచ్చారన్నారు. ఆడపిల్లలు కూడా సమాజంలో సమానంగా ఎదుగుతున్నారని, తిండికి లేకపోయినా తల్లిదండ్రులు పిల్లల్ని చదివిస్తున్నారని తెలిపారు. భారత్ యువశక్తి గల దేశం.. ఆ యువశక్తి పాన్ డబ్బాల దగ్గర ఉండకూడదని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ట్రైనింగ్ ఇప్పిస్తుందని, ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు.

తన తపన కూడా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం, స్వయంశక్తి మీద బ్రతికేలా చేయడమని చెప్పుకొచ్చారు. పేదలకు బ్యాంకులు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని అన్నారు. పెద్దలు బ్యాంకు రుణాలు ఎగ్గొడుతున్నారేమో కానీ, మన మహిళా సంఘాలు మాత్రం 98 శాతం రీపేమెంట్ చేస్తున్నాయని వెల్లడించారు. నైపుణ్యం, సృజనాత్మకత ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. ప్రాచీన వృత్తులు కాపాడుకోవాలని, దీనికోసం తాను మంత్రిగా ఉన్నప్పుడు నిత్యం ఆరాటపడ్డారని చెప్పుకొచ్చారు. వృత్తి పనులు చేసే వారు సమాజం మేలు చేసేవారన్నారు. చేతి వృత్తుల వారు జీవితాలను త్యాగం చేసి మానవ కళ్యాణానికి తోడ్పడే వాళ్ళని, వారికి ఏం ఇచ్చినా తక్కువేనని అన్నారు. చేతి వృత్తుల వారి పట్ల మన మైండ్ సెట్ మారాలని, వారి పట్ల చిన్న చూపు తగదన్నారు. ఆపదలో ఉన్నవారికి, అవసరం ఉన్నవాడికి సహాయం చేసేవారే నిజమైన మనిషి అని చెప్పారు.

## వసతిగృహ విద్యార్థికి పాము కాటు...

**బలగం, సిరిసిల్ల :**

బీసీ సంక్షేమ హాస్టల్లో ఉంటున్న ఆరో తరగతి విద్యార్థి శుక్రవారం పాము కాటు గురయ్యాడు.దారవత్ రోహిత్ ఇల్లంతకుంట మండలం గాలిపల్లి లో ని జడ్పీ హై స్కూల్లో ఆరవ తరగతి చదువుతూ, అదే గ్రామంలోని బీసీ సంక్షేమ హాస్టల్లో ఉంటున్నాడు. శుక్రవారం హాస్టల్లోనే దారవత్ రోహిత్‌కి పాము కాటు వేయడంతో సిబ్బంది వెంటనే ఇల్లంతకుంట పీహెచ్ సీలో ప్రథమ చికిత్స అందించి, పరిస్థితి విషమంగా ఉండటంతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి ఎల్లారెడ్డి పేట లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి అందిస్తున్నారు.

## విద్యార్థిని పరామర్శించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**బలగం టీవీ ,రాజన్న సిరిసిల్ల:**

పాము కాటు వేసిన విద్యార్థిని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రిలో పరామర్శించారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలం గాలి పల్లి గ్రామంలోని బీసీ సంక్షేమ హాస్టల్లో 6వ తరగతి చదువుతున్న రామావత్ రోహిత్ (12 )విద్యార్థి కుడి చేతి పై ప్రమాదవశాత్తు నాగుపాము కాటు వేసింది. బాలుడిని కొట్టిన నాగపామును గ్రామస్తులు గుర్తించి చంపి వేశారు.

రోహిత్ నాగుపాము కాటు వేయడం , అస్వస్థకు గురికావడం గమనించిన హాస్టల్ సిబ్బంది వెంటనే ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం విద్యార్థికి సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో పాము కాటు చికిత్సను అందించారు. బాలుని కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేట మండలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో బాలుడిని పరామర్శించిన అదనపు కలెక్టర్, బాలుని ప్రస్తుత పరిస్థితి గురించి ఆరా తీశారు. ప్రమాదం నుండి బాలుడు కోలుకుంటున్నాడని, బాలుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అదనపు కలెక్టర్ వైద్యులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట బీసీ వెల్ఫేర్ అధికారి మనోహర్రావు ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ రామ చంద్రమ్ సంబంధిత అధికారులు తదితరులు హాజరైనారు.

## గల్ఫ్ బాధితుడు ఇమ్రాన్‌కు ఆపన్న హస్తం అందించిన ఆది..

**-క్షేమంగా స్వదేశానికి ఇమ్రాన్...**

**బలగం టీవీ , సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణానికి చెందిన ఇమ్రాన్ రెండు నెలల క్రితం ఉపాధి నిమిత్తం సూపర్ మార్కెట్లో పనిపై సౌదీ అరేబియా వెళ్లాడు. వెళ్లిన కొద్ది రోజులకే ఆరోగ్యం బాగా లేకపోవడంతో సౌదీ అరేబియాలో ఫైల్స్ ఆపరేషన్ చేయించుకున్నాడు.ఆపరేషన్ చేసుకున్న ఆరోగ్యం కుదుట పడకపోవడంతో ఇండియా పంపాలని యాజమాన్యాన్ని కోరగా వారు ఇండియాకు పంపక పోగా, కొడుతున్నారని,చంపేస్తామని బెదిరిస్తున్నారని స్వదేశానికి రప్పించాలని సోషల్ మీడియా వేదికగా ఇమ్రాన్ వేడుకున్నారు.. ఇమ్రాన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి రావడంతో తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ ఇమ్రాన్ ను తిరిగి స్వదేశానికి రప్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇండియన్ ఎంబసీ, సౌదీ అరేబియా దేశానికి లేఖ రాసి అధికారులతో మాట్లాడారు. గత నెల 7 వ తేదిన ఎన్నారై బైరా దేవ్ యాదవ్ ఇమ్రాన్ దగ్గరికి వెళ్లి కలవుగా, ఇమ్రాన్ స్వదేశానికి వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు..ఇచ్చిన హామీ మేరకు అన్ని ఏర్పాట్లు చేయగా గురువారం ఇమ్రాన్ సౌదీ అరేబియా నుండి హైదరాబాదు కు సురక్షితంగా చేరుకున్నాడు.ఇబ్బందుల్లో ఉన్నానని ఇమ్రాన్ విడియో చూసి తక్షణమే స్పందించి,తనకు నెల రోజులగ ఎన్నారై బైరా దేవ్ యాదవ్ వద్ద ఆశ్రయం కల్పించి,సురక్షితంగా ఉంచి స్వదేశానికి వచ్చేలా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ఇమ్రాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇమ్రాన్ కు నెల రోజులుగా ఆశ్రయం కల్పించి క్షేమంగా స్వదేశానికి వచ్చేలా కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించిన తీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జానీ మాస్టర్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్



**బలగం టీవీ , హైదరాబాద్**

టాలీవుడ్‌లో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పై లేడీ కొరియోగ్రాఫర్ లైంగిక ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆయన్ని గోవాలో అరెస్ట్ చేశారు. తాజాగా వైద్య పరీక్షల అనంతరం ఆయన్ని హైదరాబాద్ పోలీసులు ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపర్చారు. విచారణ జరిపిన న్యాయస్థానం లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న జానీ మాస్టర్‌కు 14 రోజుల రిమాండ్‌ను విధించింది. అక్టోబరు 3 వరకు రిమాండ్ విధిస్తున్నట్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల తర్వాత జానీ మాస్టర్‌ను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

తాను ఎలాంటి తప్పు చేయలేదని జానీ మాస్టర్ అన్నారు. తనను కావాలని ఇరికించిన ఆరోపణలు చేశారు. తనని ఇందులో ఇరికించిన వారిని మాత్రం ఎట్టిపరిస్థితిల్లో వదిలిపెట్టనంటూ హెచ్చరించాడు. కాగా.. జానీ మాస్టర్ అతని దగ్గర సహాయక కొరియోగ్రాఫర్‌గా పనిచేసిన మైనర్ ఈనెల 15న నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో పోలీసులు జానీ మాస్టర్‌పై ఐపీసీ 376 (2) (ఎ్న), 506, 323 సెక్షన్లతో పాటు పోక్సో కింద కేసు నమోదు చేశారు. కోర్టు జ్యుడిషయల్ రిమాండ్ విధించిన తర్వాత జానీ మాస్టర్ తరపు న్యాయవాది మీడియాతో మాట్లాడారు. జిల్లా కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేస్తామన్నారు.

పోలీసులు నిన్న రాత్రి గోవాలో జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేసి ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ట్రాన్సిట్ పిటిషన్‌తో హైదరాబాద్ తీసుకువచ్చిన పోలీసులు దాదాపు 8 నుంచి 10 గంటల పాటు విచారించారు. ఈ క్రమంలోనే జానీ మాస్టర్ చేసిన తప్పును అంగీకరించినట్టు పోలీసులు రిమాండ్ రిపోర్ట్‌లో పొందుపరిచారు. ఢీ షో సీజన్ 12 సందర్భంగా 2019 లో జానీ మాస్టర్‌తో బాధితురాలికి తొలిసారి పరిచయ మైనట్లు పోలీసులు కోర్టుకు తెలిపారు. ఆ తర్వాత దురుద్దేశంతోనే జానీ మాస్టర్ బాధితురాలిని అసిస్టెంట్‌గా చేసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. ముంబైలోని ఓ హెూటల్‌లో బాధితురాలిపై 2020లో జానీమాస్టర్ లైంగికదాడికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అప్పుడు బాధితురాలి వయస్సు 16 ఏళ్లుగా నిర్ధారించారు. గత నాలుగేళ్లలో పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని, జానీ మాస్టర్ భార్య సైతం బాధితురాలిని బెదిరించినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు.

## నేడు రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రి సమావేశం

**బలగం టీవీ , హైదరాబాద్**

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశం కానున్నారు. సచివాలయంలో (శనివారం) ఉదయం 11గంటలకు కీలక సమావేశం నిర్వహించనున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల పాటు రెవెన్యూ శాఖను, ఉద్యోగులను గత ప్రభుత్వం చిన్నచూపు చూసి నిర్లక్ష్యం ప్రదర్శించిదనే ఆరోపణల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకున్నది. చివరకు రెవెన్యూ శాఖకే ఉనికినే దెబ్బ తీస్తూ అస్తిత్వాన్నే కోల్పోయేలా చేసిందని ఉద్యోగులు గుర్తుగా ఉన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ ఉద్యోగుల సమస్యలతో పాటు రెవెన్యూ శాఖ బలోపేతానికి కృషి జరుగుతుందని విశ్వాసంతో ఉన్నారు.అందులో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఉదయం 11గంటలకు రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలతో భేటి కానున్నారు. సచివాలయంలో మంత్రి, ఉద్యోగ సంఘాల నాయకులు భేటి కావడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం.

# సింగరేణి కార్మికులకు బోనస్..

(మొదటి పేజీ తరువాయి)

అందజేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దసరా పండగకు ముందే ఈ మొత్తాన్ని వారికి అందజేయనున్నట్లు ఆయన చెప్పారు.

**విస్తరణే లక్ష్యంగా...**

సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను భవిష్యత్ అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాని ప్రకారం.. లిలి సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, జైపూర్‌లోని

ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో మరో 1%ఇ%800 మెగావాట్ల సామర్థ్యం కల మరో థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, రామగుండంలో టీఎస్ జెన్ కో ఆధ్వర్యంలో మరో 1%ఇ%800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన (పిట్‌హెడ్) 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ పరిధిలోని వీకే ఓపెన్ కాస్ట్, గోలేటీ, నైనీ ఓసీలను ప్రారంభిస్తామని, సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లల కోసం నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణతో పాటు హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్‌సాగర్‌రావు, సింగరేణి ఎండీ బలరాం, కార్మిక సంఘా ల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వం చేస్తున్న పనులను నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. గత పాలకులు గడిచిన 10 సంవత్సరాల్లో ఒక్క కిలోమీటర్ కూడా తవ్వకుండా శ్రీశైలం సొరంగ మార్గాన్ని గాలికి వదిలేశారని, 1000 కోట్ల బడ్జెట్ తో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు వ్యయం గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా 4 వేల కోట్లకు పెరిగి రాష్ట్ర ఖజానాపై పెను భారం పడిందని తెలిపారు. ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తి చేయడానికి నెలవారీగా నిధులు కేటాయిస్తామని, రాబోయే 2 సంవత్సరాల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఉమ్మడి నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని తెలిపారు.

నాడు పీపుల్ మార్చ్ పాదయాత్రలో ప్రకటించిన విధంగానే రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకుంటుందని అది ఇప్పుడు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రగతిలో ఉన్న ప్రాజెక్టులను వదిలేసి రీడిజైన్ ల పేరిట గత ప్రభుత్వం లక్షల కోట్లు దోపిడీ చేసిందని, ఫలితంగా రాష్ట్ర ఖజానా దివాలా తీసి రూ. 7 లక్షల కోట్ల మేర అప్పులు పేరుకుపోయాయని తెలిపారు. గోదావరిపై లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కృంగిపోయిందని, కృష్ణా నదిపై దృష్టి పెట్టకపోవడంతో పాలమూరు పూర్తి చేయలేదని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులకు సవరించిన అంచనాల ప్రకారం రూ. 4400 కోట్లు పెంచి శుక్రవారం జరిగే క్యాబినెట్ మీటింగ్ లో మంజూరు చేస్తామని ఇకపై డిండి ప్రాజెక్టుపై ప్రతివారం సమీక్షించాలని ఇరిగేషన్ సెక్రటరీ ఆదేశించారు. నీళ్ల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అటు గోదావరి ఇటు కృష్ణా నుంచి గత 10 సంవత్సరాలలో ఒక్క ఎకరాకు కూడా నీళ్లు రాలేదని తెలిపారు.

గత ప్రభుత్వం మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు సొరంగ మార్గం పూర్తికి పోరాటం చేశామని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఎస్ ఎల్ బి సి హై లెవెల్ కెనాల్ కు సంబంధించిన మరమ్మత్తులో ఉన్న 4 వ పంపును మూడు రోజుల్లో మరమ్మతు పూర్తి చేసి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీశైలం నీరు డెడ్ స్టోరేజ్ కి వెళ్ళినప్పటికీ ఎస్ ఎల్ బి సి ద్వారా 4 లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చు అని తెలిపారు. రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఓవర్ ఫ్లో అవుతున్నందున గొట్టిముక్కల, సింగరాజు పల్లి రిజర్వాయర్లను నింపుకోవచ్చని, అలాగే పిల్లాయిపల్లి కాలువ, బునియాధికాని కాలువ, ధర్మారెడ్డి కాల్వలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# లడ్డూలో కల్తీ జరిగింది



- **టీటీడీ ఈవో శ్యామలారావు**

**బలగం టీవీ, తిరుమల**

తిరుమల లడ్డూ తయారిలో కల్తీ జరిగిన మాట వాస్తవమేనని టీటీడీ ఈవో శ్యామలారావు స్పష్టం చేశారు. ల్యాబ్ నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా కల్తీ జరిగినట్టు గుర్తించి సరఫరాదారు నుంచి నెయ్యి కొనుగోలును ఆపివేశామని పేర్కొన్నారు. శుక్రవారం టీటీడీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లడ్డూ కల్తీపై వివరాలను వెల్లడించారు.

తిరుమల ఆలయాన్ని భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారని, అటువంటి చోట కల్తీ జరగడం దారుణమన్నారు. ఏపీలో అధికార మార్పిడి జరిగిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఈవోగా బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. లడ్డూ నాణ్యత, ప్రమాణాలు తగ్గాయని భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి తన దృష్టికి తీసుకొచ్చారని వెల్లడించారు. గత జులై నెలలో లడ్డూలో ఉపయోగించే నెయ్యిని సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లతో సమావేశమై శుద్ధమైన నెయ్యిని సరఫరా చేయాలని సూచించామని పేర్కొన్నారు. రూ. 320కు- రూ. 411కే కిలో నెయ్యిరాదని అందరు చెబుతున్నందునే అనుమానం వచ్చి జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న ప్రభుత్వ ఎన్‌డీడీబీ (నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు) ల్యాబ్‌కు జులై 6న రెండు, జులై 12 న మరో రెండు ట్యాంకర్ల శాంపుల్లను పంపామని తెలిపారు. వారి నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నుంచి వస్తున్న నెయ్యిలో ప్రమాణాలు లేవని, జంతువుల కొవ్వును వాడుతున్నారని నివేదిక ఇచ్చిందని ఆయన వెల్లడించారు.

టీటీడీకి సొంత ల్యాబ్ లేకపోవడంతో సరఫరాదారుల నుంచి వచ్చిన నెయ్యిని పరీక్షించలేకపోయారని ఈవో అన్నారు. దీంతో సరఫరాదారులకు కల్తీ నెయ్యి సరఫరా వరంగా మారిందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంతో ప్రస్తుతం నాణ్యమైన లడ్డూ భక్తులకు అందుతుందని తెలిపారు. నెయ్యి నాణ్యతను తెలుసుకోవడానికి అడల్ట్రీ ల్యాబ్ టెస్ట్ ఇక్విప్‌మెంట్‌ను విరాళంగా ఇచ్చేందుకు ఎన్డీబీబీ ముందుకు వచ్చిందని, విదేశాల నుంచి యంత్రాలు రావాల్సి ఉందని తెలిపారు.

## తెలంగాణ రైతులను
# మోసం చేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులే కాకూడదని, వాళ్లు ఔత్సాహిక వ్యాపారవేత్తలు కావాలన్నారు. టెక్స్‌టైల్ మార్కెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయాలన్న దీక్ష తమ ప్రభుత్వంలో ఉన్నట్లు చెప్పారు. భారతీయ సంప్రదాయ నైపుణ్యాన్ని దెబ్బీయాలని బ్రిటీష్ పాలకులు కుట్ర పన్నారని, కానీ మహాత్మా గాంధీ గ్రామీణ సంప్రదాయ స్కిల్స్‌కు ఊతం ఇచ్చారని, కానీ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని పాలించినవాళ్లు విశ్వకర్మ వర్గీయులను విస్మరించినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు.

దీంతో ఆ రంగం కుదేలైందన్నారు. విశ్వకర్మ స్కీమ్‌తో గత ఏడాదిలో 20 లక్షల మంది లబ్ధి పొందారని, మరో 8 లక్షల మంది వివిధ స్కిల్స్‌లో శిక్షణ పొందినట్లు చెప్పారు. విశ్వకర్మ యోజన కేవలం ప్రభుత్వ పథకం కాదు అని, వేల సంవత్సరాల నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి వాడుకోవాలన్నారు.

## ప్రతి టెండర్
# వివరాలను బహిర్గతం చేయాలి

- **అమృత్ టెండర్ల అవినీతిపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ**

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం ఉంచకుండా మొత్తం వ్యవహారాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నదని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక విమర్శలు చేసిన మేఘ కంపెనీకి కూడా టెండర్లు అప్పజెప్పినట్లు దాదాపు 40 శాతంకు పైగా అంచనాలు పెంచి మరీ పనులను అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయని కేటీఆర్ తన లేఖలో కేంద్ర మంత్రికి తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం అమృత్ టెండర్ల తాలూకు సమాచారాన్ని పూర్తిగా దాచి ఉంచుతున్న నేపథ్యంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని టెండర్ల తాలూకు డాక్యుమెంట్లని వెంటనే బహిర్గతం చేయాలని, ఈ టెండర్లు దక్కించుకున్న కంపెనీల తాలూకు వివరాలను కూడా ప్రజల ముందు పారదర్శకంగా ఉంచాలని తన లేఖలో కేటీఆర్ డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన టెండర్లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి కేటీఆర్ డిమాండ్ చేశారు. అమృత్ పథకం నిధులలో జరుగుతున్న అవినీతిపైన కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని కేటీఆర్ కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి చెందిన శోధ కంపెనీ ఇతర కంపెనీలతో కలిసి రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ ప్రాజెక్టుల కాంట్రాక్టులను ఎలాంటి అర్హతలు లేకున్నా దక్కించుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ ఎత్తిపోతల కాంట్రాక్టు పనులను సృజన్ రెడ్డి కంపెనీతోపాటు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ఆరోపణలు చేసిన మేఘ కంపెనీ, కేఎన్ఆర్ కంపెనీలకు కాంట్రాక్టులు అప్పజెప్పినట్టు కేటీఆర్ తన లేఖలో కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కేఎన్ఆర్ కంపెనీలో ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి వాటాలు ఉన్నాయన్న విషయాన్ని గుర్తించాలని ఇవ్వాలని కేటీఆర్ కోరారు.

మొత్తం తొమ్మిది నెలల కాలంలో రాష్ట్రంలో పురపాలక శాఖ పరిధిలో జరిగిన అన్ని టెండర్లలోను ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగే కార్యక్రమాల తాలూకు టెండర్ల విషయంలో నిజాలను నిగ్గు తేల్చి ప్రజల ముందు ఉంచాలని కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రులను కేటీఆర్ కోరారు. రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి తో పాటు మీ సొంత పార్టీ బిజెపికి చెందిన నేతలు సైతం చేస్తున్న ఆరోపణలపైన వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్న అవినీతి కార్యక్రమాలలో కేంద్రానికి కూడా భాగస్వామ్యం ఉందని ప్రజలు నమ్ముతారని కేటీఆర్ హెచ్చరించారు.

# నెయ్యిలో జంతువుల కొవ్వు ఓ కట్టు కథ

- **వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు**

**బలగం టీవీ, తిరుమల**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దేవుళ్లను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. వంద రోజుల పాలనపై ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి తిరుమల లడ్డూ తయారిలో కల్తీ నెయ్యి అంటూ కట్టుకథ అల్లారని దుయ్యబట్టారు. శుక్రవారం తాడేపల్లి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేమేనా అంటూ ప్రశ్నించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న చంద్రబాబు వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సుప్రీంకోర్టుకు , ప్రధానికి లేఖ రాస్తానని వెల్లడించారు. అన్ని నియమ నిబంధనలు, మూడుసార్లు టెస్టింగ్‌ల తరువాతే వచ్చే రిపోర్టు అనంతరం నెయ్యి లడ్డూ తయారికి వెళ్తుందని అన్నారు. గత టీడీపీ, వైసీపీ హయాంలో నెయ్యి ప్రమాణాలు లేవని టీడీపీ 16 సార్లు, వైసీపీ 18 సార్లు ట్యాంకర్లను తిరిగి పంపించిందని గుర్తు చేశారు.కల్తీ జరిగిందని తప్పుడు ప్రచారంతో దారుణ అబద్ధాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీల నుంచి , ప్రజల నిలదీతల నుంచి దృష్టిని మరల్చడానికి ఈ నాటకం వాడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి భక్తుల మనోభావాలు, టీటీడీ ఆలయ పవిత్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తిరుమలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. ల్యాబ్‌లను మెరుగుపర్చామన్నారు. బోర్డు తీసుకున్న నిర్ణయాల్లో ప్రభుత్వ ప్రమేయం ఉండదని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి 45 సార్లు అయ్యప్పమాల వేసుకున్నగొప్ప భక్తుడని కొనియాడారు. తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రిగా కావడం ఆంధ్రప్రదేశ్ దౌర్భాగ్యమని అన్నారు .

# బంగ్లాదేశ్ ఆలౌట్.. భారత్‌కు భారీ ఆధిక్యం

**బలగం టీవి, చెన్నై**

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు ఆసక్తికరంగా మారింది. రెండో రోజు పేసర్ జస్ప్రీత్ బుమ్రా(4/50), ఆకాశ్ దీప్(2/19)లు బంగ్లాదేశ్ జట్టు బ్యాటర్లను కాసేపు కూడా క్రీజులో నిలవనీయలేదు.బంగ్లాను 149 పరుగులకే ఆలౌటైంది.. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. 308 పరుగుల ఆధిక్యంలో ఉంది. శుభ్‌మన్ గిల్ (33), రిషబ్ పంత్ (12) క్రీజులో ఉన్నారు.

అంతకుముందు 376 ఓవర్ నైట్ స్కోర్ తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ 37 పరుగులు మాత్రమే జోడించింది. సెంచరీ హీరో అశ్విన్ ఏడు పరుగులే చేయగా.. జడేజా ఒక్క పరుగు కూడా జోడించలేదు. ఆకాశ్ దీప్(17), బుమ్రా(7), సిరాజ్(0) చేశారు. బంగ్లాదేశ్ బౌలర్లలో హసన్ మహముద్(5/83) ఐదు వికెట్లు తీయగా.. టాస్కిన్ అహ్మద్(3/55) మూడు వికెట్లు పడగొట్టాడు. నహిద్ రాణా, మెహదీ హసన్ మీరాజ్ తలో వికెట్ తీసారు.

ఇక భారత్ బౌలింగ్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా(4/50) నిప్పులు చెరిగాడు. ఆకాశ్ దీప్, జడేజా, సిరాజ్ లు తలా రెండు వికెట్లు పడగొట్టారు. దాంతో బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే కుప్పకూలింది. బంగ్లాదేశ్ బ్యాటర్లలో షకీబ్ అల్ హసన్(64 బంతుల్లో 5 ఫోర్లతో 32), మెహదీ హసన్ మీరాజ్(52 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 27 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు.




అనంతరం 227 పరుగుల అధిక్యంతో రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ (5) మరోసారి విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీతో రాణించిన జైస్వాల్ (10), కోహ్లి(17)లు పెవిలియన్‌కు చేరుకున్నారు. దీంతో భారత్ 67 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. అయితే.. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా ఆడుతున్నాడు. రిషబ్‌పంత్‌తో కలిసి రెండో రోజు ఆటను ముగించాడు.

ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 376 పరుగులు చేసింది. టీమ్‌ఇండియా బ్యాటర్లలో రవిచంద్రన్ అశ్విన్ (113, 133 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీ సాధించగా.. రవీంద్ర జడేజా (86, 124 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు), యశస్వి జైస్వాల్ (56, 118 బంతుల్లో 9 ఫోర్లు) లు హాఫ్ సెంచరీలతో రాణించారు.

# ఏఎన్‌ఆర్ ప్రయాణం ప్రతీ ఒక్కరికి ప్రేరణ

- **నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**

**బలగం టీవి, హైదరాబాద్**



ఏఎన్ఆర్ ప్రయాణం ప్రతీ ఒక్కరికి ప్రేరణ అని నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. దివంగత లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వర్ రావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నందమూరి బాలకృష్ణ తన సందేశాన్ని పంచుకున్నారు.

తెలుగు సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం.మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఏఎన్ఆర్ పాత్రలు, తెలుగు సినిమాకు ఆయన చేసిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన కృషి, కీర్తి, స్ఫూర్తి యాక్టర్లందరికీ మార్గదర్శకం. ఏఎన్ఆర్ శతజయంతి సందర్భంగా తెలుగు సినీరంగానికి ఆయన అందించిన అపారమైన సేవలకు మనమందరం శిరసు వంచి కృతజ్ఞతలు తెలుపుదాం..నాటకరంగం నుండి చిత్రరంగం వరకు ఏఎన్ఆర్ చేసిన ప్రయాణం ప్రతి ఒక్కరికి ప్రేరణ. ఇవాళ మనమందరం ఆయనకు నివాళి అర్పిస్తూ.. ఏఎన్ఆర్ నటన, కృషి, పట్టుదలతో వెలసిన విజయాలను స్మరించుకుందామం అని పేర్కొన్నారు.

# 4 భాషల్లో ఎన్‌టీఆర్ డబ్బింగ్

**బలగం టీవి, హైదరాబాద్**



జూనియర్ ఎన్‌టీఆర్‌కు తెలుగే కాకుండా పలు ఇతర భాషలు వచ్చున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో 'దేవర' కోసం ఆయన మల్టీ లాంగ్వేజ్? ట్యాలెంట్‌ను ఉపయోగించారట. ఈ చిత్రం కోసం ఆయన తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళంలోనూ డబ్బింగ్ చెప్పినట్లు స్వయంగా వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న సినీ అభిమానులు తారక్‌ను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

# 400 వికెట్ల మైలు రాయికి బుమ్రా




**బలగం టీవి, చెన్నై**

బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమ్‌ఇండియా పేసర్ బుమ్రా అరుదైన మైలురాయి అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్‌లలో కలిపి 400 వికెట్లు పూర్తి చేశాడు.బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో 36.5వ ఓవర్ వద్ద హసన్ అహ్మద్ వికెట్‌తో బుమ్రా ఈ ఫీట్ అందుకున్నాడు. కాగా , ఈ ఫీట్ సాధించిన 6వ టీమ్‌ఇండియా పేసర్‌గా నిలిచాడు. ఈ లిస్ట్‌లో దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ 687 వికెట్లతో టాప్‌లో ఉన్నాడు. ఇక ఓవరాల్‌గా భారత్ నుంచి 400 ప్లస్ వికెట్లు తీసిన 10వ బౌలర్‌గానూ బుమ్రా నిలిచాడు.




# ఫియర్ తెలుగు మూవీ టీజర్ విడుదల

**బలగం టీవి, హైదరాబాద్**

వేదిక మెయిన్ లీడ్‌గా అరవింద్ కృష్ణ, అనీష్ కురువిల్లా, సాహితి దాసరి, పవిత్రా లోకేశ్, జయప్రకాశ్, సయాజీ షిండే ప్రధాన పాత్రల్లో రూపొందిన హర్రర్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందిన ఫియర్ మూవీ టీజర్ శుక్రవారం విడుదల చేశారు. దత్తాత్రేయ మీడియా బ్యానర్‌లో అభి ఈ సినిమాను నిర్మించగా, డా. హరిత గోగినేని దర్శకత్వం వహించారు.


# దేశం తరఫున ఆడేందుకు డబ్బులు డిమాండ్ చేసిన నగాల్ : ఏఐటీఏ

**బలగం టీవి, హైదరాబాద్**

డేవిస్ కప్‌లో దేశం తరఫున ఆడేందకు భారత్ టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ డబ్బులు డిమాండ్ చేశాడని అఖిల భారత టెన్నిస్ సంఘం (ఏఐటీఏ) తెలిపింది. ఈ విషయాన్ని సుమిత్ నగాల్ కూడా అంగీకరించాడు. అయితే స్టాండర్ట్ ప్రాక్టీస్ కోసమే అడిగినట్లు ఆయన వివరణ ఇచ్చాడు.

పూర్తి వివరాల్లోకెళ్తే.. గాయమని అబద్ధం చెప్పి డేవిస్ కప్‌కు సుమిత్ నగాల్ దూరమయ్యాడని ఏఐటీఏ ప్రధాన కార్యదర్శి అనిల్ ధూపర్ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. వెన్ను నొప్పి కారణంతో నగాల్ డేవిస్ కప్‌ను ఆడలేదని, కానీ ఇప్పుడు చైనాలో ఆడటానికి అతను సిద్ధమయ్యాడని ధూపర్ అన్నాడు. తాజాగా అనిల్ ధూపర్.. సుమిత్ నగాల్ గురించి మరోసారి కీలక విషయాలు చెప్పాడు.

"డేవిస్ కప్ ఆడటానికి సుమిత్ నగాల్




వార్షిక ఫీజుగా సుమారు రూ.45 లక్షలు (50 వేల డాలర్లు) చెల్లించాలని డిమాండ్ చేశాడు. దేశం తరఫున ఎవరైనా ఆడేందకు ఇలా డబ్బులు డిమాండ్ చేస్తారా? చెల్లింపులు జరగలేదు కాబట్టే, నగాల్ ఆడలేదు. దీని గురించి దేశం తెలుసుకోవాలి. టాప్స్ ద్వారా కూడా ప్లేయర్లకు నిధులు అందుతుంటాయి. డేవిస్‌కప్‌లో ఆడినందుకు కూడా వాళ్లకు డబ్బులొస్తాయి. ప్రపంచకప్ గ్రూప్ 1లో ఆడితే ఐఏటీఏకు రూ.30 లక్షలు వస్తాయి. అందులో 70 శాతం ఆటగాళ్లకు పంచుతాం. మిగిలిన 30 శాతం మాత్రమే ఐఏటీఏ వద్ద ఉంటాయి. మరే ఇతర ఆటగాడు కూడా తమ వాటా నగదు బహుమతి కన్నా ఎక్కువ అడగలేదు" అని అనిల్ ధూపర్ పేర్కొన్నాడు.

ఏఐటీఏ వ్యాఖ్యలపై సుమిత్ నగాల్ స్పందించాడు. ఫీజు అడిగిన మాట వాస్తవమే అని తెలిపాడు. ఆటగాళ్లు సన్నద్ధమయ్యేందుకు ఖర్చులెన్నో ఉంటాయని, ఆ దృష్ట్యానే స్టాండర్డ్ ప్రాక్టీస్ కోసమే అడిగానన్నాడు. దేశం తరఫున ఆడటం గర్వకారణమని, కానీ వెన్నునొప్పి కారణంతోనే డేవిస్ కప్‌కు, తాజాగా చైనా ఓపెన్‌కూ దూరమయ్యానని నగాల్ తెలిపాడు. డబ్బుల కోసమే అనేది అవాస్తమని అన్నాడు.

# రజనీకాంత్ 'వెట్టయాన్' టీజర్ విడుదల

**బలగం టీవి, హైదరాబాద్**



ఇండియన్ సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వెట్టయాన్. తెలుగులో వేటగాడు అని వస్తున్న ఈ సినిమాకు జై భీమ్ ఫేమ్ టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం 2024 దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. అయితే ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తే.. రజనీకాంత్ జైలర్ తర్వాత మరోసారి పోలీస్ పాత్రలో అలరించబోతున్నట్లు తెలుస్తుంది. మాస్ ప్యాక్‌డ్‌గా ఉన్న ఈ టీజర్‌ను మీరు చూసేయండి. ఈ సినిమాకు జైలర్ వంటి బ్లాక్ బస్టర్ ఆల్బమ్‌ను అందించిన అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. లైకా ప్రోడక్షన్స్ నిర్మిస్తుంది. ఈ పాన్ ఇండియా సినిమా తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో మంజు వారియర్, ఫహాద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషరా విజయన్, రోహిణి, అభిరామి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్ పర్సన్ల నియామకం

బలగం టీవీ, హైదరాబాద్

తెలంగాణలోని 16 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా, పెద్దపల్లి, మేడ్చల్, రంగారెడ్డి, నారాయణపేట, మహబూబాబాద్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లు, ఉపాధ్యక్షులు, కొత్త పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**రాజన్న సిరిసిల్ల జిల్లా :**

సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా వేముల స్వరూప, వైస్ చైర్ పర్సన్ గా నేరేళ్ళ నర్సయ్య.

వీర్నపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా లకావత్ రాములు, వైస్ చైర్ పర్సన్ గా లెంకల లక్ష్మణ్.

రాచల బొప్పారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా షేక్ షబ్బీర్ బేగం, వైస్ చైర్ పర్సన్ గా గుండడి రాంరెడ్డి.

గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కొమిరిశెట్టి విజయ, వైస్ చైర్ పర్సన్ గా పత్తూరి అంజిరెడ్డి.

పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా తలారి రాణి, వైస్ చైర్ పర్సన్గా వేముల రాంరెడ్డి.

**పెద్దపల్లి జిల్లా**

పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఈర్ల స్వరూప, వైస్ చైర్ పర్సన్గా కూర మల్లారెడ్డి.

జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా గండు సంజీవ్, వైస్ చైర్ పర్సన్ గా కొమ్మ పోచాలు.

# కాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్ధాలు ప్రచారం



- **మల్లన్నసాగర్ లో 21 టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నాయి.**
- **కాళేశ్వరం మునిగింది, కొట్టుకుపోయిందని వాళ్లకి..**
- **మల్లన్నసాగర్ లోని జలాలే చెంపపెట్టు లాంటి సమాధానం**
- **కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యపు ఆరోపణలు చేశారు**
- **కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోతే మల్లన్న సాగర్లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చాయి.**
- **కాంగ్రెసోళ్లకు చెంపపెట్టు లాంటి సమాధానం.**
- **మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు**
- **మల్లన్నసాగర్ వద్ద బీఆర్ఎస్ బృందం ప్రత్యేక పూజలు.**

బలగం టీవీ, హైదరాబాద్

కేసీఆర్ రైతుల కోసం పనిచేస్తుంటే, రేవంత్ సర్కార్ దిక్కుమాలిన రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. దుబ్బాక, నర్సాపూర్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు పి.వెంకటరామారెడ్డి, దేశపతి శ్రీనివాస్, డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, మాజీ ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి మల్లన్న సాగర్ లో గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈసందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాళేశ్వరం ప్రాజెక్టు పని అయిపోయిందని, 93 వేల కోట్లతో పనులు జరిగితే లక్ష కోట్ల అవినీతి అని దుష్ప్రచారం చేశారని విమర్శించారు. కాళేశ్వరం లో అవినీతి జరిగితే ఎల్లంపల్లి నుండి లక్ష్మి బ్యారేజ్, అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ కు నేడు నీళ్ల ఎలా వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు.నేడు అన్ని ప్రాజెక్ట్ లలో నీళ్ల నిండు కుండలా ఉన్నాయంటే అది ప్రాజెక్ట్ ఫలితమేనన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రాజెక్టుల నిర్మాణంను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు, అధికారంలో ఉన్నప్పుడు కూడా బుద్ధిమారడం లేదన్నారు. 21టీఎంసిల నీటితో కళకళలాడుతున్న మల్లన్న సాగర్ లో పూజలు నిర్వహిస్తామని వొస్తే అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. మీరు వచ్చి పూజలు చేయండి చేసిన పాపాలు కొన్నయినా పోతాయని హితవు పలికారు.

మల్లన్న సాగర్ లో పండే ప్రతి గింజలో కెసిఆర్ పేరుంటుంది అని, రైతు గుండెల్లో కెసిఆర్ ఉంటాడని తెలిపారు. కాళేశ్వరం కొట్టుకుపోయింది అంటున్న కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలన్నారు. కాళేశ్వరం కొట్టుకు పోతే అన్నపూర్ణలో 3, రంగనాయక సాగర్ లో 3, మల్లన్న సాగర్ లో 21, కొండపోచమ్మ సాగర్ లో 10 టిఎంసిల నీళ్ల ఎలా ఉన్నాయని ఆయన ప్రశ్నించారు.

గతంలో ఆగస్టు నెలలో చేప పిల్లలు వేశామని, నేడు (సెప్టెంబర్ 20) దాటినా చేప పిల్లలు వేయలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి చేపలు, రొయ్యలు వేసి మత్స్య కారులను ఆదుకోవాలన్నారు. చెరువు, కుంటలను ప్రాజెక్టులతో అనుసంధానం చేసుకోవడంతో మత్స్య కారులకు మేలు జరిగిందన్నారు.

మెదక్, యాదాద్రి, సిద్దిపేట జిల్లలో పంటలు పండటం మీకు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. మల్లన్న సాగర్ పూర్తి అయిందని, అసంపూర్తిగా ఉన్న కాలువలు పూర్తి చేయాలన్నారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు, మూసీ కి నీళ్ల తీసుకెళ్తా అన్నారు. దానికి కెసిఆర్ నిర్మించిన మల్లన్న సాగర్ తోనే సాధ్యం అవుతుంది కదా అని ఆయన పేర్కొన్నారు.

# వైద్య ఆరోగ్య పరిస్థితులపై బీఆర్ఎస్ కమిటీ

బలగం టీవీ, హైదరాబాద్

తెలంగాణలోని గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న దుర్భరమైన వైద్య, ఆరోగ్య పరిస్థితుల పతనంపై బీఆర్ఎస్ ఒక నిజనిర్ధారణ, అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు కేటీఆర్. మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ టి.రాజయ్య ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో రాజయ్యతో పాటు డాక్టర్ సంజయ్, డాక్టర్ ఆనంద్ మెతుకు ఉన్నారు. ఈ కమిటీ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, వివిధ ఆసుపత్రులను సందర్శించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

# కారులో దళిత బాలికపై సామూహిక లైంగికదాడి

బలగం టీవీ, లక్నో

ఉత్తర ప్రదేశ్‌లోని మథురలో నడుస్తున్న ఒక కారులో ఒక దళిత బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక లైంగికదాడి చేసి, ఆమెను రోడ్డు పక్కన తోసివేసినట్లు పోలీసులు శుక్రవారం వెల్లడించారు. మైనర్ బాలిక తండ్రి ఫిర్యాదు దృష్ట్యా నిందితులపై ఒక ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు, ఆ ముగ్గురి కోసం గాలింపు జరుగుతున్నట్లు వారు తెలియజేశారు. సుమారు 13 ఏళ్ల ఆ బాలికను వైద్య పరీక్ష నిమిత్తం జిల్లా మహిళా ఆసుపత్రికి పంపినట్లు, ఆ తరువాత ఆమె ప్రకటనను మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయనున్నట్లు ఎస్‌పి (గ్రామీణ) త్రిగుణ్ బిసెన్ తెలిపారు. బాలిక తండ్రి దాఖలు చేసిన ఫిర్యాదును ఎస్‌పి ఉటంకిస్తూ, గురువారం ఉదయం అల్పాహారం కోసం సరకుల కొనుగోలుకుతమ ఇంటి దగ్గరలోని ఒక దుకాణానికి మైనర్ వెళ్లినప్పుడు ఆ ఘటన జరిగిందని తెలియజేశారు. దుకాణం వద్ద నీరజ్ అనే వ్యక్తి మత్తు పదార్థాలు కలిపిన నీటి సీసాను ఆమెకు ఇచ్చినట్లు, ఆమె నీటిని తాగగానే ఆమెకు కళ్లు తిరగసాగినట్లు, స్పృహ కోల్పోయినట్లు ఫిర్యాదు పేర్కొన్నది. నీరజ్, అతని మిత్రుడు శైలేంద్ర, మరొక అనుచరుడు ఆమెను కారులో తీసుకువెళ్లిపోయినట్లు తెలుస్తోంది. నడుస్తున్న కారులోనే వారు పూర్తిగా స్పృహ కోల్పోని ఆమెపై అత్యాచారం చేసి, బర్సానా రోడ్డు ఫ్లై ఓవర్‌పై ఆమెను కారులో నుంచి తోసివేసి పారిపోయినట్లు తెలుస్తోంది. స్పృహలోకి వచ్చిన తరువాత బాలిక ఇంటికి వెళ్లి ఆ ఘటన గురించి తన తల్లిదండ్రులకు చెప్పినట్లు ఫిర్యాదు పేర్కొన్నది.



# విదేశీ పర్యటనల్లో రాహుల్ గాంధీ పచ్చి అబద్ధాలు

- **కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి**

బలగం టీవీ, హైదరాబాద్

విదేశీ పర్యటనల్లో రాహుల్ గాంధీ ఎపైగాపచ్చి అబద్దాలు చెబుతున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. ఇటీవల విదేశీ పర్యటల్లో భాగంగా రాహుల్ గాంధీ బీజేపీ పట్ల చేసిన వ్యాఖ్యలపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీగా పార్లమెంటులో రాహుల్ గాంధీ హాజరు శాతానికి సంబంధించిన వివరాలను పోస్ట్ చేశారు. ఇందులో రాహుల్ గాంధీ 15వ లోక్ సభలో 43 శాతం హాజరుతో 2 చర్చల్లో పాల్గొని ఎటువంటి ప్రశ్నలు అడగలేదని, అలాగే 16వ లోక్ సభలో 52 శాతం హాజరై 14 చర్చల్లో పాల్గొని కూడా సున్నా ప్రశ్నలు అడిగారని తెలిపారు. ఇక 17వ లోక్ సభలో 51 శాతం హాజరుతో 99 ప్రశ్నలు అడిగారని పేర్కొన్నారు. దీనిపై ఆయన పార్లమెంటులో మోడీ ప్రభుత్వం తనని, తన పార్టీని మాట్లాడనివ్వడం లేదని విదేశీ పర్యటనల్లో రాహుల్ గాంధీ పచ్చి అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. లోక్ సభ గత 3 సమావేశాలను గమనిస్తే రాహుల్ గాంధీ ఎన్నిసార్లు హాజరయ్యారు, ఎన్నిసార్లు ప్రజాసమస్యల మీద స్పందించారో అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. ఇక ఇతర ఎంపీల పనితీరు, హాజరు సగటుతో పోలిస్తే రాహుల్ గాంధీ రికార్డ్ చాలా పేలవంగా ఉందని కిషన్ రెడ్డి ఆరోపించారు.